క్లుప్తంగా

12 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

కొండమల్లేపల్లి : ముస్లిం మైనార్టీలకు రంజాన్ తోఫా, ఇఫ్తార్ విందులు ఇవ్వడం కాదని 12శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఎస్ ఎస్‌యూఐ తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్ ఎం డీ.ఖదీర్ మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనార్టీల రిజర్వేషన్ల ఊసే ఎత్తడం లేదన్నారు. రంజాన్ తోఫా, ఇఫ్తార్ విందులతో ముస్లిం మైనార్టీలను మభ్యపెడుతుందని తెలిపారు.

బాలల పరిరక్షణ కమిటీకి సమాచారం అందించాలి

అడవిదేవులపల్లి : గ్రామంలో బాల్యవివాహాలు, అక్రమ దత్తతలు, భ్రూణ హత్యలు వంటివి జరుగుతున్నప్పుడు గ్రామంలోని బాలల పరిరక్షణ కమిటీకి తెలియాజేయాలని ఉల్సాయి పాలెం గ్రామ సర్పంచ్ ప్రియాంక, ఉపసర్పంచ్ పార్వతి ఆ గ్రామస్తులకు సూచించారు. మంగళవారం ఆ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బాలల పరీరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.ఈ సమావేశంలో డీసీపీయూ సిబ్బంది రమణి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమణి, కార్యదర్శి మూర్తి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లీలాకుమార్, వార్డు సభ్యులు వెంకటమ్మ, శివ నాయక్, కో ఆప్షన్ సభ్యులు లక్ష్మి, ఏఎన్ఎం కవిత, అంగన్‌వాడీ టీచర్లు, పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి



డ్రెయినేజీ పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ భగవాన్ నాయక్, వైస్ ఎంపీపీ దిలీప్‌రెడ్డి

తిరుమలగిరి(నాగార్జునసాగర్): బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ ఆంగోతు భగవాన్ నాయక్ అన్నారు. మండలంలోని యల్లాపురంతండా గ్రామపంచాయితీలో గ్రామపంచాయతీ నిధులు రెండున్నర లక్షలతో నిర్మించే డ్రెయినేజీ పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ కొర్ర బిక్షా నాయక్, మాజీ ఎంపీటీసీ కొర్ర దేవు నాయక్, తావు పంచాయతీ కార్యదర్శి శేఖర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

వేములపల్లి : మండలంలోని ఆమనగల్లు గ్రామంలో ఇటీవల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పెరుమాళ్ల జాకోబ్ మృతిచెందాడు. విషయం తెలుసుకున్న డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్ మంగళవారం జాకోబ్ చిత్రపటం వద్ద పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మాలి కాంతారెడ్డి, చొక్కయ్యగౌడ్, కోల సైదులు, పెరుమాళ్ల నగేష్, వినోద్, రాజ్యలక్ష్మి, రమేష్, సైదులు పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

నిడమనూరు : నవీన్ హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ప్రజాసంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నవీన్ హత్యకు నిరసనగా మండల కేంద్రంలో మంగళవారం నల్ల బ్యానర్‌తో రాస్తారోకో చేసి బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దళితుడు కాబట్టే బీసీ వర్గానికి చెందిన వారు నవీన్‌ను హత్య చేశారని ఆరోపించారు. రాస్తారోకో సందర్భంగా కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను, ఎంఎస్‌పీ జిల్లా ఇన్‌చార్జ్ ఆడెపు నాగార్జున, దళిత సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పోలే రవి, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు లకుమాల మధులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తలారి రాంబాబు, లింగాల ప్రభాకర్, దైద శ్రీను, బొజ్జ చిన్న, వెంకటేశ్వర్లు, నాగార్జున, తిరుపతయ్య, భాస్కర్, వెంకన్న, వెంకట్, బొర్ర మోష, పుల్లయ్య, రమేష్, దొరబాబు పాల్గొన్నారు.

మట్టి కూజలు పంపిణీ

మిర్యాలగూడ టౌన్ : ప్రస్తుతం ఎండలు ముదురుతుండటంతో చల్లటి నీరు తాగేందుకు మంగళవారం మాజీ ఎమ్మెల్యే రేపాల శ్రీనివాస్ వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పాదాచారులకు స్థానిక మహాత్మా జ్యోతిరావ్ పూలే విగ్రహం వద్ద మట్టి కూజలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మట్టికుండలు వాడి ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. తాను ప్రస్తుతం 150 కుండలు మాత్రమే పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

మిర్యాలగూడ టౌన్ : బీజేపీ అనుబంధ ఓబీసీసెల్ ఆధ్వర్యంలో ఈనెల 14వ తేది వరకు చేపట్టే 'పల్లె పల్లెకు ఓబీసీ-ఇంటింటికీ బీజేపీ' అనే కార్యక్రమంలో భాగంగా మంగళవారం సాగర్ రోడ్డులో అంబేద్కర్ విగ్రహం వద్ద వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మండల కో ఆర్డినేటర్, పట్టణ అధ్యక్షుడు శేఖర్, జిల్లా ఉపాధ్యక్షుడు యాదగిరి, గిరి, శ్యాం, కొరుపుల యాదగిరి, మందుల రాజు పాల్గొన్నారు.

సామాజిక దార్శనికుడు జ్యోతిరావు పూలే



మిర్యాలగూడ : ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు, తదితరులు



దేవరకొండ : జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్, తదితరులు



హాలియాలో జ్యోతిరావుపూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు, సిబ్బంది

మిర్యాలగూడ : మహాత్మా జ్యోతిరావు పూలే అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడిచి ఆయన ఆశయ సాధనకు కృషిచేయాలని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. మంగళవారం పూలే 197వ జయంతి సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పూలే చిత్రపటానికి, అదేవిధంగా పట్టణంలోని పూలే విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సాగర్ రోడ్డులో ఉన్న పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ విజయసింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్ భార్గవ్, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీలు సరళహన్మంతరెడ్డి, బాలాజీనాయక్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, జిల్లా రైతుబంధు సమితి సభ్యులు వీరకోటిరెడ్డి, జెడ్పీటీసీ కుర్ర సేవ్యానాయక్, మోసిన్‌అలీ, కాంగ్రెస్ నాయకులు డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బీఎల్ఆర్, పీసీసీ కార్యదర్శి చిరుమర్రి కృష్ణయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్, అర్జున్, వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

దామరచర్లలో..

మహాత్మా జ్యోతిరావుపూలే 197వ జయంతిని మంగళవారం దామరచర్ల మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి బైరం దయానంద్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె.సుభాని, సైదులు, శివ, యాదగిరి, దుర్గయ్య, శాంతమ్మ పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్ : బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి మహాత్మా జ్యోతిరావ్‌పూలే 197వ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, మున్సిపల్ కమిషనర్ రవీందర్‌సాగర్ పూలమాల వేసి నివాళులర్పించారు. అదే విధంగా మాజీ ఎమ్మెల్యే శ్రీనివాస్, మలమహానాడు, టీడీపీ కార్యాలయంలో, బీజేపీ, బీసీ సంఘం ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

మాడుగులపల్లి : మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను మండల వ్యాప్తంగా మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ జితేందర్‌రెడ్డి సిబ్బందితో కలిసి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద సర్పంచ్ మంగ యాదయ్య గ్రామస్తులతో కలిసి నివాళులర్పించారు.

వేములపల్లి : మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతిని మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ పుట్టల సునీత జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అజ్మీరాదేవిక, సూపరింటెండెంట్ నర్సింహ, కృపయ్య, సందీప్, వెంకటయ్య, చంటి, పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరామ్‌పూలే జయంత్యుత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. మండలంలోని బంగారుకుంటతండా గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను నాయక్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు.

హాలియా : వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో వారు జ్యోతిరావు పూలే చిత్రపటానికి హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, పూలమాల వేసి నివాళులర్పించారు. పీఆర్‌టీయూ టీఎస్ అనుముల మండల కమిటీ ఆధ్వర్యంలో పూలే జయంతిని నిర్వహించారు.అలాగే ప్రభుత్వ స్కూళ్లు, కళాశాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యులు సురభి రాంబాబు, ఉడ్తూరి శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కార్యదర్శి శ్రీనాధరాజు, గ్రేడ్-3 కార్యదర్శి నరసింహ, సూపర్‌వైజర్ ఎంఏ ఖలీల్, సిబ్బంది కామెర్ల రాములు, శ్రీను, రామలింగం, నగేష్ రిటైర్డ్ ఎంఈఓ నరాల కొండయ్య, రాష్ట్ర పీఆర్‌టీయూ అసోసియేట్ అధ్యక్షుడు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి మధు, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

నిడమనూరు: ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం జ్యోతిరావు పూలే జయంతి సందరంగా పూలే చిత్రపటానికి ఎంపీపీ బొల్లం జయమ్మ, జెడ్పీటీసీ నందికొండ రామేశ్వరి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రమోద్ కుమార్, మట్టారెడ్డి, రవి, వెంకట్రాములు ఉనారు.

త్రిపురారం : మండల కేంద్రంలోని ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయంతో పాటుగా పలు గ్రామ పంచాయతీల్లో మంగళవారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి అధికారులు, ప్రజాసంఘాల నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనుముల పాండమ్మ, ఎంపీడీఓ అలివేలు మంగమ్మ, తహసీల్దార్ కేసీ ప్రమీలా, త్రిపురారం సర్పంచ్ అనుముల శ్రీనివాస రెడ్డి, ఎంపీఓ బిక్షం రాజు, పంచాయతీ కార్యదర్శి కోడిరెక్క రాజు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ : సామాజిక విప్లవకారుడు, సంఘ సంస్కర్త బీసీల ఆరాధ్యదైవమైన మహాత్మా జ్యోతిరావుపూలే 197వ జయంతిని నందికొండ మున్సిపాలిటీలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ రవీందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ బిన్ని, కౌన్సిలర్లు రమేశ్‌జీ, ఇందిర, మంగ్తానాయక్ కార్యాలయ సిబ్బంది నాయకులు మోహన్‌నాయక్, విక్రం తదితరులు పాల్గొన్నారు. పైలాన్‌కాలనీలోని బీసీభవన్‌లో రేపాలకు ఆంజనేయులు, బొడ్డువెంకట్, మంజల రామదాసు, లాలూగౌడ్, జంగయ్య, కొండల్, సాంబశివరావు, కృష్ణ, సైదులుగౌడ్, పాల్గొన్నారు



మిర్యాలగూడ టౌన్ : మున్సిపల్ కార్యాలయంలో..



నాగార్జునసాగర్ : మున్సిపల్ కార్యాలయం వద్ద..



దేవరకొండ : స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



మిర్యాలగూడ : పూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే

దేవరకొండ : బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే అని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం దేవరకొండలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మహాత్మా జ్యోతిబా పూలే సందర్భంగా పూలే చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. సీఐటీయూ, ప్రజాసంఘాలు, స్పోర్ట్ అసోసయేషన్ ఆధ్వర్యంలో పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్, వైస్ ఎంపీపీ సుభాష్, మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, కృష్ణ, శ్రీశైలం గౌడ్, తౌఫిక్, సయ్యద్, రాజు, సీఐటీయూ, స్పోర్ట్స్‌అసోసియేషన్ సభ్యులు ఉన్నారు.

చింతపల్లి : మండల పరిధిలోని వింజమూరు గ్రామాల్లో మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలను అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకుడు యాదయ్య, జంగయ్య, మురళీ, శ్రీను, బ్రహ్మచారి, శంకర్, చంద్రయ్య, శేఖర్ పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో మంగళవారం జ్యోతిరావుపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ హెచ్ఎం కర్నాటి వెంకటేశ్వర్లు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లోక్యానాయక్, చంద్రయ్య, కళమ్మ, జగదీశ్, నాగేంద్రమ్మ, నీరజ, నల్ల నర్సింహా, అక్కిరెడ్డి శ్రీపతిరావు పాల్గొన్నారు. .

డిండి : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు మంగళవారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ గిరిబాబు, ఎంపీఓ శ్రావణ్‌కుమార్, సర్పంచ్ మేకల సాయమ్మ కాశన్న, ఎంపీటీసీ ఏటి. రాధిక కృష్ణ, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర : జ్యోతిరావు పూలే 196వ జయంతి వేడుకలను మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ నాయకుల విగ్రహాల ఉత్సవాల కమిటీ అధ్యక్షుడు, ఎంపీటీసీల సంఘం మండల అధ్యక్షుడు పులిమాల కృష్ణారావుల ఆధ్వర్యంలో పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నడ్డి లింగయ్య, ఎంఎస్ఎఫ్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆడెపు నాగార్జున, నాయకులు వెంకటేశ్వర్లు, శ్రీను, విద్యాసాగర్ పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్బంగా ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వల్లపురెడ్డి, ఎంపీడీఓ మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.



మాడుగులపల్లి : ఎంపీడీఓ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న సిబ్బంది



నిడమనూరు ఎంపీడీఓ కార్యాలయంలో..



వేములపల్లి : పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎంపీపీ సునీత



పెద్దవూరలో విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



చింతపల్లి : వింజమూరులో..



త్రిపురారంలో..



డిండి: ఎంపీడీఓ కార్యాలయంలో..



నాగార్జున సాగర్ : బీసీ భవన్‌లో..

నేడు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నిడమనూరు: మండలంలోని ఇండ్లకోటయ్యగూడెం, తుమ్మడం, ఊట్కూర్ గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలోబుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు ఏపీఎం నర్సింహ తెలిపారు. ఐకే గూడలో ఉదయం 10గంటలకు, తుమ్మడంలో 11 గంటలకు, ఊట్కూర్‌లో 12 గంటలకు ఆయా కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.

మాడుగులపల్లి : మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, కన్నెకల్లు, గార్లకుంటపాలెం గ్రామాల్లోని ఐకేపీ కేంద్రాలను సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ బుధవారం ప్రారంభించనున్నారు. పోరెడ్డిగూడెం, చిరుమర్తి, ఆగామోత్కూర్, గురప్పగూడెంలో ఐకేపీ కేంద్రాలను ఎమ్మెల్యే భాస్కర్‌రావు ఆదేశాల మేరకు ఎంపీపీ పోకల శ్రీవిద్య ప్రారంభించనున్నట్లు ఎంపీపీ సలహదారు రాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : మండలంలోని అల్వాల గ్రామంలో గల ఐకేపీ కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఎమ్మెల్యే నోముల భగత్ ప్రారంభించనున్నట్లు ఏపీఎం లక్ష్మీ నారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

హాలియా : అనుముల మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు ఏపీఎం కళావతి మంగళవారం తెలిపారు. మండలంలోని రామడుగు, చింతగూడెం, శ్రీనాథపురం గ్రామాల్లో నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాలను సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ ప్రారంభించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

16న టీఎస్ మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

త్రిపురారం : మండలంలోని కంపాసాగర్ పరిధిలో బాబుసాయి పేట రోడ్డులో కృషి విజ్ఞాన కేంద్రం సమీపంలో ఉన్న టీఎస్ మోడల్ స్కూల్‌లో ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు నూతన అడ్మిషన్ల కోసం ఈ నెల 16న (ఆదివారం) ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ బురుగు నిర్మల మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆరో తరగతిలో ప్రవేశానికి ఉదయం 10గంటల నుంచి 12 గంటల వరకు, 7వ తరగతి నుంచి 10వ తరగతిలో ప్రవేశాలకు 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అర్హత పరీక్ష ఉంటుందన్నారు. అర్హత పరీక్షకు అరగంట ముందే హాజరు కావాలని తెలిపారు.

నేడు దివ్యాంగులకు ఉచిత బస్‌పాస్ మేళా

మిర్యాలగూడ టౌన్ : వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్టీసీ సహకారంతో ఈనెల 12న స్థానిక బస్టాండ్ ఆవరణలో దివ్యాంగులకు ఉచిత బస్సు పాసుల మేళా నిర్వహిస్తున్నట్లు వాసవీ క్లబ్ నిర్వాహకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేళా కార్యక్రమం ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు ఈ మేళా నిర్వహిస్తున్నందున ప్రతి దివ్యాంగుడు తనతో పాటు సదరం సర్టిఫికేట్, ఆధార్‌కార్డు జీరాక్స్, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోను తీసుకుని మేళా వద్దకు రావాలన్నారు.

రోడ్లపై ధాన్యం ఆరబోస్తే కఠిన చర్యలు

మిర్యాలగూడ టౌన్ : రోడ్లపై ధాన్యం ఆరబోయటంతో రోడ్డు ప్రమాదాల జరిగే అవకాశం ఉందని మిర్యాలగూడ రూరల్ అదనపు ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి అన్నారు. మంగళవారం మండలంలోని తుంగపాడు, లావూడితండా రోడ్డు వద్ద ధాన్యం ఆరబోసిన ప్రాంతాన్ని పరిశీలించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రోడ్లపై ఎక్కడపడితే అక్కడ ధాన్యం ఆరబోయోడంతో వాహనాలు స్లీప్ అయి ప్రమాదాలు సంభవిస్తున్నాయని, ఈ విషయాన్ని రైతులు గమనించాలన్నారు. రోడ్లపై ధాన్యం ఆరబోస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. ప్రమాదాలు జరగకుండా రైతులు సహకరించి రోడ్లపై ధాన్యం ఆరపోయవద్దన్నారు.


మహిళలు ఆర్థికంగా ఎదగాలి



మాట్లాడుతున్న చైర్మన్ భార్గవ్

మిర్యాలగూడ టౌన్ : వ్యాపారాలను చేసుకుని మహిళలు ఆర్థికంగా ఎదుగాలని మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, మున్సిపల్ కమిషనర్ రవీందర్ సాగర్ అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో షిరో హోమ్ ఫుడ్ సంస్థ ద్వారా మహిళలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షీరో హోమ్ ఫుడ్ సంస్థ ఒకే రుచి, ఒకే రంగు అలాగే శుభ్రత ఉండే దానిపై శిక్షణ తెలుగు రాష్ట్రాల్లో ఇవ్వడం అభినందనీయమన్నారు.తెలుగు రాష్ట్రాల్లో వందలాది కిచెన్‌లను ప్రారంభించి మహిళలకు స్వయం ఉపాధి వంటి అవకాశాలను కల్పిస్తున్న తీరు అమోఘమన్నారు. ఈ సంస్థ వారు తోటి సువర్ణ అవకాశాలు చేసుకొని వ్యాపారాలు అభివృద్ధి చేసుకోవాలన్నారు. కరోనాకు ముందు ఎక్కువ శాతం బయట ఫుడ్‌కు అలవాటు పడిన వారు కరోనా తరువాత ఇంటి వంటలనే ఎక్కువ తింటున్నారని, దీంతో మంచి ఆదరణ పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా డీఎంసీ శివాజీ, షిరో సంస్థ అధికారులు విజయ్ వర్మ, బాబు భూషన్, మెప్మా టీఎంసీ పాతేపాక బక్కయ్య, సీఓలు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, పార్వతితో పాటు పలువురు ఆర్‌పీలు తదితరులున్నారు.

ముగిసిన పదో తరగతి పరీక్షలు



మిర్యాలగూడ : పరీక్ష రాసి బయటకు వస్తున్న విద్యార్థులు

మిర్యాలగూడ : ఈనెల 3న ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు మంగళవారం ముగిశాయి. గతంలో పదో తరగతిలో 11 పేపర్లు ఉండగా గతేడాది మాదిరగానే ఈ సంవత్సరం కూడా 6 పేపర్లకు కుదించారు. ప్రధానంగా మాథ్స్, సోషల్ సబ్జెక్టులు పేపర్లు చాలా కఠినంగా వచ్చాయి. ఎరీక్ష రాసిన అనంతరం వీడ్కోలు చెప్పుకున్నారు.

కొండమల్లేపల్లి : పదో తరగతి పరీక్షలు మంగళవారంతో ముగిశాయి. మండల కేంద్రంలోని నాలుగు పరీక్ష కేంద్రాలలో మొత్తం 819 మంది విద్యార్థులకు గాను 815 మంది హాజరైనట్లు ఆయా పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు తెలిపారు. పరీక్షలు ముగియడంతో పదో తరగతి విద్యార్థులు తమతమ నివాసాలకు ఆనందంతో వెళ్లారు.

వాటర్ ప్లాంట్‌ను సద్వినియోగం చేసుకోవాలి



ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఆర్డీఓ

దేవరకొండ : వేసవిలో ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు గాను ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్‌లు దోహదపడుతాయని దేవరకొండ ఆర్డీఓ గోపిరాం అన్నారు. మంగళవారం దేవరకొండ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో స్థానిక బస్టాండులో ఏర్పాటు చేసిన ఉచిత ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రయాణికులకు చల్లని తాగునీరు అందించేందుకు ప్యూరిఫైడ్ వాటర్‌ను అందుబాటులో ఉంచడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ రాజీవ్ ప్రేమ్‌కుమార్, అసిస్టెంట్ మేనేజర్ భారతీబాయి, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్ : ప్రయాణీకుల కోసం ఏర్పాటు చేసి చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ ఆర్ఎం శివకుమార్, ఎంవీఐ జిలానీ అన్నారు. మంగళవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో డీఎం బొల్లెద్దు పాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. ప్రయాణీకుల కోసం పరిశుభ్రమైన తాగునీటిని ఏర్పాటు చేసినందున సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్టీసీ సిబ్బంది తదితరులున్నారు.

సమష్టిగా పనిచేస్తేనే వచ్చే ఎన్నికల్లో విజయం

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్



దేవరకొండ : వృద్ధురాలికి కంటి అద్దాలు పెడుతున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరొండ: బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేసి వచ్చే ఎన్నికల్లో విజడంకా మోగించాలని దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం స్థానిక సాయి శివ ఫంక్షన్ హాల్లో చందంపేట మండలానికి సంబంధించిన బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసంరదృంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ శ్రేణులు ఉద్యమ స్ఫూర్తితో మెలగాలని సూచించారు. నియోజకవర్గ సమాగ్రాభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గ పరిధిలో లిఫ్టుల ఏర్పాటుతో ఉమ్మడి చందంపేట మండలం సస్యశ్యామలం కానుందని పేర్కొన్నారు. అనంతరం తెలంగాణ షిప్ అండ్ గోట్ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజుయాదవ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ముత్యాల సర్వయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో మల్లారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, రాజవర్ధన్ రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, సుభాష్‌గౌడ్, టివిఎస్.రెడ్డి, గోవిందుయాదవ్, మోహన్‌కృష్ణ, శంకర్‌నాయక్, లక్ష్మణ్‌నాయక్, అనంతగిరి,రాజు, కృష్ణ, పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అమలులో..

దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలు అవుతున్నాయని ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ అన్నారు. మంగళవారం దేవరకొండ మున్సిపాల్టీ పరిధిలోని 18వ వార్డులో నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా ఆయా వార్డులో నిర్వహించే క్యాంపుల్లో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి కళ్లజోళ్లను అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, కౌన్సిలర్ వీరమోని అంజిగౌడ్, కమిషనర్ వెంకటయ్య, పొన్నెబోయిన సైదులు, జయప్రకాష్, బొడ్డుపల్లి కృష్ణ, తౌఫిక్, ఎస్తర్, విజయ్, సయ్యద్ పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

కొండమల్లేపల్లి : ముస్లిం మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. రంజాన్ ఉపవాస దీక్షల సందర్భంగా మంగళవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ఈద్గా అభివృద్ధికి రూ.10లక్షలు మంజూరు చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో కేసాని లింగారెడ్డి, పస్నూరి యుగేందర్‌రెడ్డి, రమావత్ దస్రూనాయక్, నేనావత్ రాంబాబునాయక్, సురేష్, సాయి, కాశయ్య, తులసిరాం, వెంకటయ్య, లాలు, సక్రునాయక్, మత పెద్దలు ఎంఏ.శుకూర్, సలాం, ముజీబ్, పాల్గొన్నారు.